క్లుప్తంగా

నేడు మండల సర్వసభ్య సమావేశం

రొళ్ల: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 10 గంటలకు సాధారణ మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీపీ కవిత, ఎంపీడీఓ రామారావు తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే తిప్పేస్వామి హాజరుకానున్నారు. మండల, గ్రామ స్థాయి అధికారులు ప్రగతి నివేదికలతో సమావేశానికి రావాలని కోరారు.

మాజీ సైనికుల కార్యవర్గం ఎంపిక

రొళ్ల: నియోజకవర్గ మాజీ సైనికుల కార్యవర్గాన్ని మంగళవారం ఎంపిక చేశారు. గౌరవాధ్యక్షుడిగా కల్లప్ప, అధ్యక్షుడిగా శ్రీరామిరెడ్డి, కార్యదర్శిగా నంజేగౌడు, డైరెక్టర్‌గా పాండురంగేగౌడు తదితరులను ఎంపిక చేశారు. అదేవిధంగా తాలూకా కేంద్రంలోని మాజీ సైనికులు, ప్రస్తుతం విధుల్లో ఉన్న సైనికుల సౌకర్యార్థం సమావేశం, విశ్రాంతి తీసుకోవడం, ఇతరాత్ర కార్యకలాపాల నిర్వహణకు న్యాయవాది వైసీ గోవర్ధన్‌రెడ్డి ప్రత్యేకంగా గది కేటాయించారన్నారు.

విరాళం అందజేత

సోమందేపల్లి: గోరంట్ల మండలంలో నాయీ బ్రాహ్మణుల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మండల కేంద్రానికి చెందిన నాయీ బ్రాహ్మణులు మంగళవారం రూ.10,116 విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, వెంకటేష్, అశ్వర్థప్ప, మనోహర్, సంజీవ రాయుడు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో సత్తా


కె.గుణశేఖర్


జే.అగస్త్య

హిందూపురం టౌన్: ఇటీవల ఎన్‌టీఏ నిర్వహించిన జేఈఈ మెయిన్స్ పరీక్షల్లో స్థానిక ఎల్ఆర్‌జీ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మంగళవారం విడుదలైన ఫలితాల్లో కళాశాలకు చెందిన కె.గుణశేఖర్ 97.42 శాతం, జే.అగస్త్య 90.157 శాతం మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ భాస్కర్ తెలిపారు. కష్టపడి చదివి, ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల కార్యదర్శి బాలసుందరం, ఏఓ సంజీవరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటరామిరెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

108 సేవలపై అవగాహన

అమరాపురం: స్థానిక శిర రోడ్డులో ఉన్న శ్రీసాయి విద్యానికేతన్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయులు, విద్యార్థులకు 108 సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఎంటీ నరసింహమూర్తి మాట్లాడుతూ.. ఎవరికైనా ప్రమాదం జరిగితే గ్రామాల్లో ఉన్న విద్యార్థులు వెంటనే 108కు ఫోన్ చేయాలన్నారు. అమరాపురం మండలానికి ప్రభుత్వం ఓ 108 వాహనాన్ని సమకూర్చిందన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం. అనిత, పైలట్ మహేష్ పాల్గొన్నారు.

విద్యార్థి అదృశ్యంపై కేసు నమోదు

లేపాక్షి: స్థానిక జవహర్ నవోదయ విద్యాలయంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న చైతన్యకృష్ణ (18) అనే విద్యార్థి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ ధనుంజయ తెలిపారు. మంగళవారం ఉదయం నవోదయ విద్యాలయంలో 7:30 గంటలకు టిఫిన్ తిన్నాడని విద్యాలయ సిబ్బంది పేర్కొన్నారు. అయితే స్టడీకి వెళ్లే సమయంలో విద్యార్థి కనబడక పోవడంతో తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. పుట్టపర్తి మండలం రాచవారిపల్లి నుంచి వచ్చిన విద్యార్థి తండ్రి రమేష్ నాయుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

నేడు గడప గడపకూ మన ప్రభుత్వం

అమరాపురం: మండలంలోని హనుమంతనపల్లి గ్రామంలో బుధవారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మునిస్వామి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

మళ్లీ జగనే ముఖ్యమంత్రి



ఈ చిత్రంలో కనిపిస్తున్న మహిళ పేరు గుడ్డం తిప్పమ్మ, అమరాపురం మండలంలోని ఆరోనపల్లి గ్రామం. ఈమె కుటుంబానికి గత మూడు సంవత్సరాల్లో జగనన్న అమ్మ ఒడి ద్వారా రూ.14,000, వైఎస్సార్ చేయూత కింద రూ.18,750, వైఎస్సార్ ఆసరా కింద రూ.12,554, వైఎస్సార్ సున్నా వడ్డీ (డ్వాక్రా) రూ.10,032, వైఎస్సార్ రైతు భరోసా ద్వారా రూ.40,500, వైఎస్సార్ పింఛన్ కానుక కింద రూ.1,38,500, వైఎస్సార్ పంటల బీమా ద్వారా రూ.6,216తో కలుపుకుని మొత్తం రూ.2,40,552 లబ్ధి చేకూరింది. గతంలో ఎవరూ చేయని విధంగా సీఎం జగనన్న పథకాలు ప్రవేశపెట్టారని తిప్పమ్మ చెబుతోంది. మహిళలకు ఎంతో మేలు చేశారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌కు ఓటు వేసి, రుణం తీర్చుకుంటామని తెలిపింది.



ఈ ఫోటోలో కనిపిస్తున్న ఈమె పేరు కళాదేవి. హిందూపురం పట్టణంలోని 11వ వార్డు మోడల్ కాలనీలో ఉంటోంది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అధికారంలోకి వచ్చాక ఈమె కుటుంబానికి అమ్మ ఒడి ద్వారా రూ.42 వేలు, వైఎస్సార్ చేయూత ద్వారా రూ.56,250, ఆసరా ద్వారా రూ.15,074, సున్నా వడ్డీ తదితర పథకాల ద్వారా మూడున్నరేళ్లలో రూ.1,16,116 లబ్ధి చేకూరింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాకే తమకు న్యాయం జరిగిందని కళాదేవి హర్షం వ్యక్తం చేస్తోంది. జగన్ మేలు మరువలేమని తెలిపింది.


పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి


పథకాల బ్రోచర్లను అందజేస్తున్న ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్

- సీఎంగా గెలిపించుకుంటాం
- ఆయన హయాంలోనే పేదల సంక్షేమం
- గడప గడపకూ మన ప్రభుత్వంలో లబ్ధిదారుల హర్షం

అమరాపురం: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న సీఎం జగన్‌ను మళ్లీ గెలిపించుకుంటాం. జగన్ నాయకత్వంలో పథకాలు పారదర్శకంగా అందుతున్నాయని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం మండల పరిధిలోని బసవనపల్లి గ్రామ సచివాలయం పరిధిలోని ఆరోనపల్లి గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో చేపట్టిన అభివృద్ధి, పథకాలను వివరించారు. ప్రతి ఇంటికీ మంజూరైన పథకాలతో కూడిన బుక్‌లెట్లను అందజేశారు. ఆయా కాలనీల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నవరత్నాల్లో పథకాలు బాగున్నాయని.. ప్రభుత్వ కార్యాలయాల వద్దకు వెళ్లకుండానే తమకు ఇంటి వద్దకే అందుతున్నాయని లబ్ధిదారులు ఎమ్మెల్యేకు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుని సీఎంగా చేసుకుంటే పథకాలు సక్రమంగా అందుతాయని వివరించారు. ప్రజలు, రైతులకు ఎలాంటి సమస్య వచ్చినా మండల కేంద్రానికి రాకుండా గ్రామ సచివాలయం, ఆర్బీకే కేంద్రాల్లో పరిష్కరించుకోవచ్చన్నారు. ఎస్సీ, బీసీ కాలనీల్లో సీసీ రోడ్లు వేయాలని కాలనీవాసులు విన్నవించారు. ఒకటి రెండు చోట్ల డ్రైనేజీ ఏర్పాటు చేయాలని కోరారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ నళిని, డైరెక్టర్ రాజేశ్వరి, లక్ష్మీదేవి, ఎంపీపీ ఈరన్న, జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క, సింగిల్‌విండో అధ్యక్షుడు చిక్కన్న, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, ఎంపీటీసీ నరసింహమూర్తి, సర్పంచ్ భాగ్యమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు దివాకర్, నరసింహప్ప, శివకుమార్, రమేష్, శివానాయక్, పీఆర్ మూర్తి, ఎంపీడీఓ మునిస్వామి, ఏఓ.మంజునాథ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేస్తాం..

హిందూపురం టౌన్: వచ్చే ఎన్నికల్లో హిందూపురంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరేస్తామని ఎమ్మెల్సీ అన్నారు. ఇప్పటికే మున్సిపల్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో టీడీపీని మట్టికరిపించామని, హిందూపురం ప్రజలు మార్పును కోరుకుంటున్నారని వెల్లడించారు. మంగళవారం పట్టణంలోని 11 వార్డు మోడల్‌కాలనీలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గడప గడపకూ వెళ్లి.. మూడున్నరేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో కుటుంబానికి చేకూరిన లబ్ధిని వివరించారు. ఏవైనా సమస్యలున్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. ప్రజాసంకల్ప యాత్రలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రచారం తూచా తప్పకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. కుల, మత, రాజకీయ పార్టీలను చూడకుండా, తమకు ఓటు వేసారా లేదా అని ఆలోచించకుండా పారదర్శకంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలన సీఎం వైఎస్ జగన్ అందిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో 175కు 175 స్థానాలను సాధించడంతో పాటు మరో 25 ఏళ్ల పాటు వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉంటారన్నారు. అందరి మంచిని కోరుకుంటూ అహర్నిశలు కృషి చేస్తున్న జగనన్నను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. హిందూపురం ఎమ్మెల్యేగా గెలిచిన బాలకృష్ణ.. హిందూపురానికి ఏ మాత్రం మంచి కానీ, అభివృద్ధి కానీ చేయలేదన్నారు. ఇప్పటికీ తండ్రి పేరుచెప్పుకునే బాలకృష్ణ కాయలమ్ముకుంటున్నాడన్నారు. తరుచూ అందరిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం.. మరలా క్షమాపణలు చెప్పడమే పనిగా మారిందన్నారు. ఇప్పటికైనా ఓ ఎమ్మెల్యేగా వ్యవహరించాలని బాలకృష్ణకు హితవు పలికారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వార్డ్ ఇన్‌చార్జ్ డిష్ చాంద్, బాలు, కౌన్సిలర్లు రహమత్‌బీ, నాగేంద్రమ్మ, అయూబ్, మల్లికార్జున, ముస్తాక్, బీజేపీ కౌన్సిలర్ అంజలి పాల్గొన్నారు.

ఉత్తమ సేవలు అందించండి

రొళ్ల: దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రం ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను తీసుకురావడం జరిగింది. గ్రామాల్లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ వలంటీర్ల సహాయంతో పూర్తి స్థాయిలో అన్ని రకాల సేవలు అందించడానికి వెల్ఫేర్ అసిస్టెంట్లు, కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ రామారావు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులతో ఈ-సర్వీసెస్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. ప్రస్తుతం సచివాలయాల ద్వారా 500 పైగా సేవలు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. అందులో 20 నుంచి 30 వరకు మాత్రమే ప్రజలకు సేవలు అందిస్తున్నామన్నారు. అయితే వంద శాతం అన్ని రకాల సేవలను సచివాలయాల ద్వారా వలంటీర్ల సహాయంతో ప్రజలకు అందించడానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ కిష్టప్ప, పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

మడకశిరరూరల్: ప్రకృతి వ్యసాయం ద్వారా పంటల సాగు రైతులకు లాభదాయకంగా ఉంటుందని జిల్లా ప్రకృతి వ్యసాయం డీపీఎం లక్ష్మానాయక్ తెలిపారు. మంగళవారం కంబాలపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ ద్వారా 20 సెంట్లల్లో రైతుకు వచ్చే ఆదాయాన్ని రైతులకు వివరించారు. ఏయే పంటలను ఏ విధంగా సాలు పద్ధతిలో సాగు చేయాలో భూమిలో కొలతలు వేసి అవగాహన కల్పించారు. ఇప్పటికే ఈ పద్ధతుల ద్వారా పంటలను సాగు చేసిన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందారని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత కల్పించిందన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం డివిజన్ ఇన్‌చార్జ్ రమేష్ పాల్గొన్నారు.


పంటల సాగుపై అవగాహన కల్పిస్తున్న డీపీఎం లక్ష్మానాయక్

ఆర్బీకేల ద్వారా చిరు ధాన్యాల సేకరణ


మాట్లాడుతున్న జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ నారాయణనాయక్

మడకశిర: రైతు భరోసా కేంద్రాల ద్వారా చిరు ధాన్యాలను సేకరించనున్నట్లు జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ నారాయణనాయక్ తెలిపారు. పట్టణంలోని వెలుగు కార్యాలయంలో మంగళవారం చిరుధాన్యాల సేకరణపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులు పండించిన జొన్నలు, రాగులు, తదితర చిరుధాన్యాలను సేకరిస్తామని తెలిపారు. పండించిన చిరుధాన్యాలను రైతులు రైతు భరోసా కేంద్రాల్లోనే అమ్మాలని కోరారు. రైతులకు సంచులను సరఫరా చేస్తామన్నారు. రైతులు ఆర్బీకేలకు వెళ్లి పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో ఏడీఏ కృష్ణమీనన్, తహసీల్దార్ ఆనందకుమార్, ఏఓ వీరనరేష్, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాల్లో ఆధార్ సేవలు

మడకశిరరరూరల్: మండలంలోని గ్రామ సచివాలయాల్లో ఏర్పాటు చేసిన ఆధార్ సేవలను ప్రజలు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ సోనిబాయి కోరారు. మంగళవారం గుండుమల సచివాలయాన్ని తనిఖీ చేశారు.

పెనుకొండ: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్‌ను ఎంపీడీఓ శివశంకరప్ప పరిశీలించారు. ప్రజలు, విద్యార్థుల అత్యవసర సేవల నిమిత్తం కళాశాలలోని ఆర్టీటీ సమావేశ భవనంలో ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని అధికారులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

కష్టపడి పనిచేస్తే గెలుపు తథ్యం

మడకశిర: వచ్చే ఎన్నికల్లో సచివాలయం కన్వీనర్లదే కీలకపాత్ర అని ఎమ్మెల్యే తిప్పేస్వామి , వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకుడు పోకల అశోక్‌కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో నియోజకవర్గంలోని 5 మండలాలకు చెందిన జేసీఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎంతో నమ్మకంతో జేసీఎస్, కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లను నియమించారని తెలిపారు. ముఖ్యమంత్రి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేయాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించే బాధ్యతను మీమీద పెట్టారని గుర్తు చేశారు. ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా.. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించాలన్నారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి గృహసారథులు కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. వైఎస్ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పని చేసి మడకశిర నియోజకవర్గంలో మరోసారి వైఎస్సార్‌సీపీ జెండా ఎగరవేయాలని కోరారు. అనంతరం సచివాలయ కన్వీనర్లకు పార్టీకి సంబంధించిన ప్రచార కిట్లను పంపిణీ చేశారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఎన్నికల ప్రచార పోస్టర్లను విడుదల చేశారు. మాజీ మంత్రి హెచ్‌బీ నర్సేగౌడ్,తిరుపతి నగరం యువజన విభాగం అధ్యక్షుడు బండ్ల లక్ష్మీపతిరాయల్, మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, వైస్ చైర్‌పర్సన్ వెంకటలక్ష్మమ్మ, మార్కెట్‌యార్డు చైర్మన్ జయరామప్ప, ఆయా కార్పొరేషన్ల డైరెక్టర్లు రామకృష్ణ, నాగరాజగౌడ్, అనిత, రాజేశ్వరి, బిదురమ్మ, పాల్గొన్నారు.


సచివాలయ కన్వీనర్లకు కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి, అశోక్‌కుమార్,

వైద్య చికిత్సల్లో నిర్లక్ష్యం వద్దు


కదిరేపల్లి పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి ఎస్‌వీ కృష్ణారెడ్డి

మడకశిర రూరల్: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వైద్యరంగానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని, అందువల్ల గ్రామీణులకు అందే వైద్య సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యం పనికిరాదని జిల్లా వైద్యాధికారి ఎస్‌వీ కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన గుండుమల, కదిరేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పీహెచ్‌సీకి రోజూ ఎంత మంది వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించి సీజనల్ వ్యాధులపై చర్చించారు. సీజనల్ వ్యాధులపై గ్రామీణులకు అవగాహన కల్పిస్తూ అప్రమత్తం చేయాలన్నారు. విధి నిర్వహణలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వైద్య సేవలు అందించాలన్నారు. అదే విధంగా వైఎస్సార్ ఫ్యామిలీ డాక్టర్ సేవలపై ప్రజలకు మరింతగా అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ మంజువాణి, మలేరియా సబ్ యూనిట్ అధికారి కోదండ రామిరెడ్డి, డాక్టర్లు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై సర్వే చేపట్టాలి

మడకశిరరూరల్: కదిరేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల్లో సీజనల్ వ్యాధులపై ఇంటింటి సర్వే చేపట్టాలని డాక్టర్ నరేష్‌కుమార్, డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి కోదండరామిరెడ్డి సూచించారు.

రొళ్ల: ఆరోగ్య సిబ్బంది చిన్నారుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ బాలప్రణీత్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సీహెచ్‌సీ ఆవరణలో ఆరోగ్య, ఆశావర్కర్లకు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

నేడు గంధం వేడుకలు

పెనుకొండ: పట్టణంలోని హజ్రత్ సయ్యద్‌షా బాబా బాబా మొయినుద్దీన్ జమాలే హుస్సేని షేహర్‌వర్ది దర్గాలో బుధవారం రాత్రి గంధం వేడుకలు నిర్వహించనున్నట్లు దర్గా నిర్వాహకులు సయ్యద్‌షా బాబా ఇబ్రహీంహుస్సేని, సయ్యద్ బాబా అంజాద్ హుస్సేని పేర్కొన్నారు. మత పెద్దల ఆధ్వర్యంలో గంధం తీసుకెళ్లి, స్వామికి సమర్పించడం జరుగుతుందని తెలిపారు. గురువారం ఉరుసు జరుగుతుందని వెల్లడించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

పెనుకొండ: పట్టణంలోని దర్గా సర్కిల్ వద్ద జాతీయ రహదారిపై మంగళవారం ద్విచక్ర వాహనం అదుపుతప్పిన ఘటనలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. వివరాలు.. అనంతపురానికి చెందిన దూదేకుల సిద్ధయ్య సోమందేపల్లి వైపు నుంచి అనంతపురానికి బయలుదేరాడు. మార్గమధ్యంలో దర్గా సర్కిల్‌లో ద్విచక్ర వాహనం అదుపు తప్పడంతో కిందపడ్డాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన అతడ్ని చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ సర్వజనాసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం అనంతపురానికి తరలించారు. కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

బుళ్లసముద్రం వద్ద..

మడకశిరరూరల్: మడకశిర నుంచి ద్విచక్ర వాహనంలో హిందూపురం వైపునకు వెళ్తున్న సమయంలో బుళ్లసముద్రం వద్ద వాహనం అదుపు తప్పడంతో ఓ యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడ్ని 108లో మడకశిర ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్సలు అందించాలరు. ఈ యువకుడిది కర్ణాటక రాష్ట్రం చిక్కబళ్లాపురం అని 108 సిబ్బంది తెలిపారు.

సచివాలయం తనిఖీ


రిజిష్టర్లను పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ కార్తీక్

పెనుకొండ: పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో ఉన్న సచివాలయాన్ని సబ్‌కలెక్టర్ కార్తీక్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో రిజిష్టర్లను పరిశీలించారు. ఎవరెవరు విధుల్లో ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. కార్యాలయం గోడలపై వున్న ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్లను పరిశీలించారు. సిబ్బంది సక్రమంగా విధులు నిర్వర్తించాలని, లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

మడకశిరలో స్కిల్ హబ్ ఏర్పాటు

మడకశిర: నియోజకవర్గంలోని యువతకు వృత్తి నైపుణ్యాలు పెంపొందించేందుకు స్థానిక ఎస్‌వైటీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్కిల్ హబ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి షేక్ అబ్దుల్ ఖయూమ్, కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 10వ తేదీ నుంచి అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్, రిటైల్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ కోర్సులు ప్రారంభిస్తామన్నారు. ఈ కోర్సుల్లో చేరడానికి ఇంటర్, డిగ్రీ ఆపైన చదివిన యువతీ యువకులు అర్హులన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. పూర్తి వివరాలకు 9493831798, 9618015012 నంబర్లలో సంప్రదించాలన్నారు.

పరామర్శ


ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే శంకర నారాయణ

పెనుకొండ రూరల్: పట్టణ పరిధిలోని రాజేశ్వరి కాలనీకి చెందిన కురుబ హనుమంతప్ప కుటుంబ సభ్యులు ఇటీవల జరిగిన ఘర్షణలో గాయపడి, అనంతపురంలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మంగళవారం ఎమ్మెల్యే శంకరనారాయణ అనంతపురం వెళ్లి, బాధితులను పరామర్శించారు. వైద్యులను అడిగి, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలన

లేపాక్షి: మండలంలోని కల్లూరు గ్రామంలో ఉన్న నాలుగు అంగన్‌వాడీ కేంద్రాలను హిందూపురం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ రెడ్డిరమణమ్మ మంగళవారం పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేసి, గోడలపై చార్ట్‌లు చక్కగా ఏర్పాటు చేయాలని కార్యకర్తలకు సూచించారు.

ఈఎస్ఐ ఆస్పత్రిలో సిబ్బందిని నియమించాలి

హిందూపురం టౌన్: స్థానిక ఈఎస్ఐ ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి, సిబ్బందిని నియమించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఈఎస్ఐ ఆస్పత్రి ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. వారు మాట్లాడుతూ.. ఈఎస్ఐ ఆస్పత్రి పరిధిలో హిందూపురంతో పాటు పరిసర ప్రాంతాల కార్మికులు దాదాపు 40 వేల మంది ఉన్నారన్నారు. ప్రతి నెలా జీతంలో ఈఎస్ఐ చెల్లిస్తున్నప్పటికీ కనీస సౌకర్యాలు ఈఎస్ఐ ఆస్పత్రిలో కల్పించడం లేదన్నారు. ఆస్పత్రిలో 19 మంది సిబ్బంది అవసరం ఉండగా.. కేవలం ఆరుమంది మాత్రమే ఉన్నారన్నారు. ఉన్న వారు సైతం సక్రమంగా పని చేయడం లేదన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి బాబు, సీపీఐ పట్టణ కార్యదర్శి వినోద్, ఏఐటీయూసీ నాయకులు ఇస్మాయిల్, కృష్ణ, మారుతీరెడ్డి, శివప్ప, ఫకృద్దీన్, రైట్ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రెడ్డి పాల్గొన్నారు.

రైతులను విస్మరించడం తగదు

పావగడ: స్థానిక తిరుమణి సోలార్ పార్క్ సౌర విద్యుత్ భవనంలో మంగళవారం నిర్వహించిన జీ-20 దేశాల ప్రతినిధుల సదస్సుకు రైతులను ఆహ్వానించకపోవడం సరికాదని స్థానిక శక్తి స్థల రైతుల క్షేమాభివృద్ధి సంఘం ప్రధాన కార్యదర్శి సాంబసదాశివరెడ్డి అన్నారు. సోలార్ పార్క్ ఏర్పాటుకు భూములిచ్చిన రైతులు, శక్తి స్థల రైతుల క్షేమాభివృద్ధి సంఘం పదాధికారులను విస్మరించి కేఎస్‌పీడీసీఎల్ అధికారులు ఏకపక్షంగా సదస్సును నిర్వహించడం తగదన్నారు. వళ్లూరు, తిరుమణి గ్రామాలకు చెందిన రెండు వేల మంది రైతులు 2,050 ఎకరాల భూమిని ఏడాదికి రూ.13 వేల చొప్పున 28 సంవత్సరాల పాటు లీజ్‌కు ప్రభుత్వానికి అందించామన్నారు.